క్లుప్తంగా

జంగుబాయి దీక్షాపరులకు పండ్లు పంపిణీ

కౌటాల: మండలంలోని వీర్దండి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద జంగుబాయి దీక్ష పొందిన స్వాములకు బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి సర్పంచ్ ఆలం మంగళ ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దీక్షాపరులు మాట్లాడుతూ ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో జంగుబాయి దీక్షను స్వీకరిస్తామని భక్తులు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు



వివరాలు నమోదు చేస్తున్న ఏఈవో శ్రీవిద్య

పెంచికల్‌పేట్: మండలంలోని అగర్‌గూడ గ్రామంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను సోమవారం ఏఈవో శ్రీవిద్య ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు.

ఆరె సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దహెగాం: మండల కేంద్రంలో సోమవారం ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు తుమ్మిడె నారాయణ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి వెంకన్న, నాయకులు దామోదర్, నానాజీ, బుజాడి వెంకన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

రెబ్బెన: రాంపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ చాపిడి జగన్నాథం కోరారు. సోమవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని గ్రామదేవత వద్ద భక్తుల కోసం షెడ్డు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు మంజూరు చేయాలన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్మశాన వాటిక, నర్సరీల వద్ద కరెంట్ సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపాలని కోరారు. జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్‌కుమార్, ఎంపీపీ సౌందర్య, ఎంపీటీసీ సంధ్యారాణి, ఉపసర్పంచ్ చాపిడి ప్రభాకర్, నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

‘రైతుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం’

ఆసిఫాబాద్‌అర్బన్: బీఆర్‌ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు పత్తిపంటపై ఆధారపడ్డారని, సాగు ఖర్చు పెరిగినందున కేంద్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు.

విజయవంతం చేయాలి

బెజ్జూర్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలో విజయవంతం చేయాలని మాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు అదే అశోక్‌లు అన్నారు.

పాఠశాలలో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్



కాగజ్‌నగర్‌టౌన్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ జియా ఉల్ హక్ అన్నారు. పాఠశాలలో సోమవారం క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పూసల శ్రీనివాస్ రావు, కరస్పాండెంట్ దోమల సురవర్ధన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



దహెగాం: పూజలో పాల్గొన్న భక్తులు



బెజ్జూర్: పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

దహెగాం: మండలంలోని బీబ్రా వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ రంగనాయక స్వామికి అభిషేకం నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేకంగా పల్లకి ఏర్పాటు చేసి రంగనాయక స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొండ్ర జగ్గ గౌడ్, ఎంపీపీ డోకె రోజా రమణి వెంకన్న, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, సుధాకర్ గౌడ్, శ్రీవర్ధన్, మహేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోలేటి టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ సీతారాములు ఉత్తమ ద్వారా దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్‌వోటూజీఎం కేహెచ్‌ఎన్ గుప్తాతో పాటు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గంగాపూర్‌లోని ప్రసిద్ధ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

‘ఉత్తర ద్వార దర్శనం సర్వపాప హరణం’

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని రాజస్థాన్ భవన్‌లో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మార్గలి ఉత్సవాల్లో భాగంగా సిర్పూర్ బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మిలు సోమవారం ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు సర్వపాప హరణం జరుగుతుందని పేర్కొన్నారు.



కాగజ్‌నగర్‌టౌన్: పూజలో బీజేపీ నాయకులు



రెబ్బెన: కోదండ రామాలయంలో భక్తుల పూజలు



జిల్లా కేంద్రంలో పూజలు చేస్తున్న పురోహితులు



బెజ్జూర్: రంగనాయక ఆలయంలో భక్తుల పూజలు

అభివృద్ధి పనులు ప్రారంభించిన సక్కు



రెబ్బెన: రోడ్డు పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

రెబ్బెన: వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మండలంలోని రాంపూర్ శివారులో గల నాబార్డు గోదాంల వద్ద అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.37లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి మద్దతు లభించే వరకు నిల్వ చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మండలానికి ఒక గోదాం ఏర్పాటు చేసిందన్నారు. గోదాంలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ చాపిడి జగన్నాథం, ఎంపీటీసీ సంధ్యారాణి, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ మహేష్‌గౌడ్, రెబ్బెన ఎంపీటీసీ మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: బెండార గ్రామంలోని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలోని నాబార్డ్ గోదాంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆత్రం సక్కు శంకుస్థాపన చేశారు. రూ.63 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, రూ. 20 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, ఎంపీపీ విమలబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ పెంటు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గాదె ప్రవీణ్, ఉప్రె రోషన్, శ్యాంరావు, మిట్ట పోషన్న, మార్కెటింగ్ శాఖ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణిలో..

తిర్యాణి: అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం మండలంలోని గంభీరావుపేట గ్రామంలోని మార్కెట్ యార్డు వద్ద సీసీ రోడ్డు, ప్రహరీ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేశ్, వైస్ చైర్మన్ హన్మండ్ల జగదీశ్, తహసీల్దార్ మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ముత్యం వరలక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మి, శంకర్ తదితరులు ఉన్నారు.

టీఎల్‌ఎం మేళాతో గుణాత్మక విద్య

కెరమెరి: ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. విద్యార్థులకు కృత్యాధార బోధన, బోధనోపకరణాల ద్వారా అవగాహన కల్పించేందుకు టీఎల్‌ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)ను రూపొందించి మండల, జిల్లాస్థాయిల్లో మేళాలు నిర్వహించేందుకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా నేడు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, ఈ నెల 6న జిల్లాస్థాయిల్లో మేళాలు నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 738 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు తమ ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

ప్రతీ పాఠశాలకు నాలుగు చొప్పున..

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ పాఠశాలకు కనీసం నాలుగు చొప్పున టీఎల్‌ఎం పరికరాలను ఉపాధ్యాయులు తయారు చేసి మేళాకు తీసుకురావాల్సి ఉంది. మండల స్థాయిలో ఎంఈవో, తొలిమెట్టు మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ హెచ్‌ఎం, రిసోర్స్ పర్సన్‌లతో కూడిన న్యాయనిర్ణేతల కమిటీని ఏర్పాటు చేస్తారు. తెలుగు, గణితం, ఆంగ్లం, ఈవీఎస్‌లలో వచ్చిన టీఎల్‌ఎం పరికరాలను ఈ కమిటీ సభ్యులు పరిశీలిస్తారు. వచ్చిన టీఎల్‌ఎంలో ఉత్తమ వాటిని ఎంపిక చేస్తారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఎస్‌ఎంసీ సభ్యులు, చైర్మన్లను భాగస్వాములు చేయనున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు మెమొంటోతో పాటు ప్రశంసాపత్రాలు అందజేస్తారు.



చౌపన్‌గూడ పాఠశాలలో టీఎల్‌ఎంతో పాఠాలు బోధిస్తున్న టీచర్

దహెగాంలో..



ప్రదర్శన తిలకిస్తున్న ఉపాధ్యాయులు

దహెగాం: మండలస్థాయి బోధనాభ్యాస సామగ్రి మేళా (టీఎల్‌ఎం)ను సోమవారం మండల కేంద్రంతో పాటు, కుంచవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధించే పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు. మేళాకు ఎంపీడీవో రాజేశ్వర్ గౌడ్, ఎంఈవో భిక్షపతి, దహెగాం సర్పంచ్ పుప్పాల లక్ష్మిలు హాజరై సామగ్రిని తిలకించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ నిర్మల, సీహెచ్ విజయలక్ష్మి, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో ‘నూతన’ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జీఎం దేవేందర్

రెబ్బెన(ఆసిఫాబాద్): గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎండీ శ్రీధర్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ మంచి ప్రగతి సాధిస్తోందన్నారు. ప్రతి ఉద్యోగి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కొత్త సంవత్సరంలో ఉద్యోగులంతా నూతనోత్తేజంతో విధులు నిర్వహించి ఏరియాను అగ్రభాగాన నిలిపేందుకు తోడ్పాటును అందించాలని కోరారు. ఎస్‌వోటూజీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్లారాజు శ్రీనివాస్‌రావు, ఏజీఎం తిరుమల్‌రావు, డీజీఎం సివిల్ సతీశ్‌బాబు, డీజీఎం ఐఈడీ ఉజ్వల్‌కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

‘వన్యప్రాణులను వేటాడితే చర్యలు’



అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై ప్రభాకర్

పెంచికల్‌పేట్: వన్యప్రాణులను వేటాడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని పెంచికల్‌పేట్ ఏఎస్సై ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సోమవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పంట చేలలో వన్యప్రాణులను వేటాడటానికి విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తీసుకుంటామన్నారు. తీగలు అమర్చే వారి వివరాలను గ్రామస్తులు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

సమీకృత కలెక్టరేట్ త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- నిర్మాణ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టరేట్ భవనంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కలెక్టరేట్ ఆవరణలో క్రమ పద్ధతి ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని, భవన లెవలింగ్, నీరు బయటకు వెళ్లే పైప్‌లైన్ పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పనులను పూర్తి చేయడంతో పాటు అదనంగా ఒక బోరు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయం బయట మొక్కలు నాటి, చదును చేసి, ప్రహరీ పనులు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 15లోగా అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఆయన వెంట ఉద్యానవన శాఖ అధికారి నదీం, ఇతర అధికారులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవో నేతలు



శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవో నాయకులు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు సోమవారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి పృథ్వి, ఉపాధ్యక్షుడు కరణశ్రీ, కార్యదర్శి వసంత్, ప్రచార కార్యదర్శి మధూకర్, పొన్న కుమార్, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు

ఆసిఫాబాద్‌అర్బన్: ఆసిఫాబాద్ నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్

బెజ్జూర్: కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు బెజ్జూర్ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

‘బీజేపీ జిమ్మిక్కుల పార్టీ’



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల: జిమ్మిక్కుల పార్టీ బీజేపీని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం మండలంలోని యాపలగూడ– కోయగూడ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం గురుడుపేటలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. బీజేపీ నేతలు ఆస్పత్రుల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు సేవ చేసే చరిత్ర తనదని, అవినీతికి పాల్పడే చరిత్ర ప్రతిపక్ష నాయకులదన్నారు. గురుడుపేటలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీలు విశ్వనాథ్, నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, సర్పంచ్ సునంద, ఉపసర్పంచ్ సుజాత, వైస్ ఎంపీపీ అమ్మక్క, పార్టీ మండల అధ్యక్షుడు వసంత్‌రావు, సర్పంచులు రమేష్, శ్రీనివాస్, శంకర్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



రెబ్బెనలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రెబ్బెన: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సెడ్మకి రాములతో కలిసి జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, ఎంఈవో వెంకటేశ్వర్లుస్వామిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బత్తుల సదానందం, ఎంపీటీసీ మధునయ్య, సర్పంచ్ అహల్యాదేవి, బీఆర్‌ఎస్ నాయకులు ఆనంద్, జహిరోద్దీన్, పీఆర్‌టీయూ సభ్యులు పాల్గొన్నారు.

తిర్యాణిలో..

తిర్యాణి: పీఆర్‌టీయూ సంఘం క్యాలెండర్‌ను జిల్లా గౌరవ అధ్యక్షుడు సెడ్మకి రాము ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో విడుదల చేశారు. సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, సర్పంచులు సుజాత, రుక్మిణి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు




పోలీసుల అదుపులో నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. పంచాయతీల నిధులను సర్పంచులకు తెలియకుండా మళ్లించిన అంశంపై కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు బయల్దేరిన పార్టీ సీనియర్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ దస్తగిర్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్, డీసీసీ ఓబీసీ చైర్మన్ దాసరి వెంకటేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, సిద్దం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీ జెడ్పీటీసీ దుర్గం సోమయ్య, మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీలను అరెస్టు చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

అయ్యప్ప పడిపూజ



ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న పడిపూజ

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని కేశవ మందిర్ ఆవరణలో ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ భార్గవ అర్చక సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ముదిగొండరాజశేఖర శర్మ, నిమ్మకంటి సంతోశ్ శర్మ, సూర్యనారాయణ శర్మ, శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు.